

# శ్రీనాన్న అష్టోత్తర శతనామావళి

# శ్రీ శ్రీనాన్న అష్టోత్తర శతనామావళి

ఓం అవతారపురుషాయ నమః
ఓం కొమ్మరగ్రామజాతాయ నమః
ఓం శ్రీసూర్యనారాయణరాజప్రియనందనాయ నమః
ఓం రాజయమ్మాత్మజాయ నమః
ఓం శ్రీవెంకటలక్ష్మీనరసింహరాజాయ నమః
ఓం జిన్నూరుపురవాసినే నమః
ఓం కర్మయోగినే నమః
ఓం పరాభక్తాయ నమః
ఓం ఆత్మజ్ఞానినే నమః
ఓం సదోదితాయ నమః
ఓం పూర్ణాయ నమః
ఓం స్థితప్రజ్ఞాయ నమః
ఓం గుణాతీతాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం దివ్యలోచనాయ నమః

ఓం శ్వేతవాససే నమః
ఓం నాన్ననామకిర్తీతాయ నమః
ఓం సద్గురవే నమః
ఓం సచ్చిదానందకందాయ నమః
ఓం భవరోగభిషజే నమః
ఓం సాక్షాత్పరబ్రహ్మణే నమః
ఓం వేదాంతవేద్యాయ నమః
ఓం శ్రీనాన్నపరమాత్మ నమః
ఓం జగదేకగమ్యాయ నమః
ఓం జగదీశిత్రే నమః
ఓం భూతాధివాసాయ నమః
ఓం ఆద్యంతరహితాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం విజ్ఞానమూర్తయే నమః
ఓం వైరాగ్యనిలయాయ నమః
ఓం శుద్ధాతిశుద్ధాయ నమః

ఓం మోక్షస్వరూపాయ నమః
ఓం మృత్యుభయనివారకాయ నమః
ఓం సమస్తభీతిభంజనాయ నమః
ఓం సంతాపహారిణే నమః
ఓం సంసారతారకాయ నమః
ఓం కమనీయగాత్రాయ నమః
ఓం రమణీయరూపాయ నమః
ఓం లోకాభిరూపాయ నమః
ఓం భక్తానురాగాయ నమః
ఓం శ్రీరమణరూపచరితవతే నమః
ఓం వేదవినుతాయ నమః
ఓం ద్వంద్వాతీతాయ నమః
ఓం శోకవిదూరాయ నమః
ఓం ప్రశాంతరూపిణే నమః
ఓం సర్వహృదయనివాసినే నమః
ఓం వాసుదేవాయ నమః

ఓం అవ్యయాయ నమః
ఓం అజాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం శివాయ నమః
ఓం జగద్ధితై కరోచనాయ నమః
ఓం దేశకాలాతీతాయ నమః
ఓం భక్తజనపరిత్రాత్రే నమః
ఓం నామరూపాతీతాయ నమః
ఓం దీనబంధవే నమః
ఓం వేదాగోచరాయ నమః
ఓం అహేతుకదయానిధయే నమః
ఓం ధీమతే నమః
ఓం అద్వైతసింసహానారూఢాయ నమః
ఓం భుక్తి ముక్తి ప్రదాత్రే నమః
ఓం సంకటమోచకాయ నమః

ఓం సర్వజ్ఞాయ నమః
ఓం సురక్షితమార్గదిశతే నమః
ఓం అద్వైతప్రబోధకాయ నమః
ఓం దేహాత్మభ్రాంతినివారకాయ నమః
ఓం అంతర్దృష్టిప్రదాయినే నమః
ఓం ధీరాయ నమః
ఓం అమృతత్వప్రదాయ నమః
ఓం మాయాధిపతయే నమః
ఓం కేవలాయ నమః
ఓం సిద్ధిదాయ నమః
ఓం ఆత్మారామాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం మంగళకారిణే నమః
ఓం నరరూపధారిణే నమః
ఓం మోహబంధమోచకాయ నమః
ఓం శాంతిప్రదాయ నమః

ఓం సర్వలోకపిత్రే నమః
ఓం అనంతాయ నమః
ఓం పరమహంసాయ నమః
ఓం ధర్మిణే నమః
ఓం అనఘగాయ నమః
ఓం జితక్రోధాయ నమః
ఓం ప్రియభాషిణే నమః
ఓం సుహృదే నమః
ఓం దుష్టబుద్ధినివారకాయ నమః
ఓం సద్గతిప్రదాయ నమః
ఓం పుణ్యాయ నమః
ఓం ధర్మగోప్త్రే నమః
ఓం అరిసూదనాయ నమః
ఓం అకించననిధయే నమః
ఓం శర్మణే నమః
ఓం భక్తపోషకాయ నమః

ఓం జ్ఞానప్రభాకరాయ నమః
ఓం అనాదిబ్రహ్మచారిణే నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం విశ్వరూపాయ నమః
ఓం క్షేత్రజ్ఞాయ నమః
ఓం సాక్షిణే నమః
ఓం నిత్యముక్తాయ నమః
ఓం శరణాగతవత్సలాయ నమః
ఓం అఖిలాంతరాత్మనే నమః
ఓం శ్రీరమణబోధామృతసారసర్వస్వాయ నమః
ఓం అరుణాచలేశ్వరాయ నమః
ఓం ఏకస్మై నమః
ఓం అద్వితీయాయ నమః
ఓం శ్రీనాన్నపరమాత్మనే నమః

ఇతి శ్రీనాన్న అష్టోత్తర శతనామావళిః సమాప్తః

శ్రీనాన్నపరమాత్మనే నమః

# అరుణాచలా! కరుణాలయా!

అరుణాచలా! కరుణాలయా! అవతారమెత్తితివే
జిన్నూరు నివాసిగా శ్రీనాన్న దేవుడవై

గతములో అరుణాద్రిపై శ్రీరమణరూపములో
వెలసి నీవు జగతినంతా చిన్మయముఁ జెయ
చూడజాలని భాగ్యహీనుల కోర్కె దీర్చుటకై
శ్రీనాన్నగా అరుదెంచినావా! దీనజనపాలా!
॥ అరుణాచలా...॥

మౌనముగ చిరుపలుకుతో నీ బోధలందగనే
పరమ సుఖమును మోక్షశాంతిని పొందిరట జనులు
మందబుద్ధులమైన మాకు ప్రవచనము తోనే
బోధ చేయగ వచ్చితివి శ్రీనాన్న గురుదేవా!
॥ అరుణాచలా...॥

నీ సన్నిధిని పొందేందుకై బహుదూరదేశాల
జనులు కూడా అరుణగిరికి తరలి వచ్చిరట
గిరిని వీడక నిలచిన శ్రీరమణదేవుడవే
కరుణతో ఆ కొండదిగి మా యింటికొచ్చితివా!
॥ అరుణాచలా...॥

అద్వయుడవు అఖిల జగముల కాదిపురుషుడవు
త్రిలోకాల నిండివున్న విశ్వరూపుడవు
దేశకాలాతీత! నీవే దేహివైనావే
నీ భక్తజనులను బ్రోవగా శ్రీనాన్న పరమాత్మా!
॥ అరుణాచలా...॥

సత్యమును, విజ్ఞానమును, ఆనందమును నీవే
నిత్యుడవు నిర్భయుడవీవు సచ్చిదానందా!
నామరూపాతీత! నీవే నామివైనావే
శ్రీనాన్న రూపము దాల్చినావా! అరుణగిరి నాథా!
॥ అరుణాచలా...॥

సర్వ హృదయ నివాసి నీవు వాసుదేవుడవు
చావు-పుట్టుక లేక వెలిగే శాశ్వతుడవేలే
వేదముల చేఁజిక్కని పరబ్రహ్మవై కూడా
మా వేదనలకూ-రోదనలకూ కరిగి వచ్చితివా!
॥ అరుణాచలా...॥

జనన-మరణ చక్రమందు చిక్కినామెట్లో
చేరితిమి శరణంటిమయ్యా! నిన్ను పరమేశా!
తల్లి నీవే తండ్రి నీవే నీదు బిడ్డలము
దీనులము మమ్మాదుకో జిన్నూరుపురవాసా!
॥ అరుణాచలా...॥

జన్మజన్మార్జితము మాది జంతుప్రవృత్తి
నీవు మాత్రము నిరంజనుడవు నిత్యముక్తుడవు
దివ్యమగు నీ జ్ఞానదృష్టిని అంధులము మాపై
నిలిపి మా కల్మషము కడుగ కదలి వచ్చితివా!
॥ అరుణాచలా...॥

సౌమ్యరూపా! భుక్తిముక్తుల దాతనీవయ్యా!
హేతురహిత-దయానిధే నిన్నడుగ పనిలేదు
మంగళకరా! నిన్ను గాంచిన భాగ్యజీవులము
నీ దృష్టి పడినది, చాలు మాకు, ధన్యులము మేము
॥ అరుణాచలా...॥

శ్రీనాన్నపరమాత్మనే నమః

## జిన్నూరు వాసం

జిన్నూరు వాసం - శిరసా నమామి
శ్రీనాన్న దేవం - మనసా స్మరామి ॥ జిన్నూరు ॥

అరుణాచలేశం - సత్యస్వరూపం
శ్రీరమణ దేవం - జ్ఞాన స్వరూపం ॥ జిన్నూరు ॥

ఆనందకందం - అవతార పురుషం
భవరోగవైద్యం - ప్రత్యక్షదైవం ॥ జిన్నూరు ॥

భక్త్యైవ సాధ్యం - వేదాంత వేద్యం
జగదీశితారం - జగదేకగమ్యం ॥ జిన్నూరు ॥

ఆద్యంత రహితం - భూతాధివాసం
ప్రభుమద్వితీయం - పరబ్రహ్మరూపం ॥ జిన్నూరు ॥

విజ్ఞానమూర్తిం - వైరాగ్యనిలయం
శుద్ధాతిశుద్ధం - మోక్ష స్వరూపం ॥ జిన్నూరు ॥

మరణోర్మినాశం - కరుణాసముద్రం
సంతాపహరణం - సంసార తరణం ॥ జిన్నూరు ॥

కమనీయ గాత్రం - రమణీయ రూపం
లోకాభిరామం - భక్తానురాగం ॥ జిన్నూరు ॥

వేదాది వినుతం - రాగాది రహితం
శోకాద్యతీతం - శాంత స్వరూపం ॥ జిన్నూరు ॥

*****